

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 19-07-2025 | సంపుటి - 24 | సంచిక - 76 రూ : 4 | పేజీలు : 8




## మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేటిపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి

హైదరాబాద్, జులై 18 : వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీ పేట్ కోచ్ ఫ్యాక్టరీ

తరువాయి 2లో

## రాసిపెట్టుకో..మరో పదేళ్లు
# మాదే అధికారం

### పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా

- రాయలసీమ లిఫ్ట్ ను చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్లాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

2లో



## కంటెంట్ క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్ తీసుకువచ్చిన యూట్యూబ్

- హైప్ అనే కొత్త ఫీచర్ ప్రవేశపెట్టిన యూట్యూబ్
- చిన్న స్థాయి క్రియేటర్లకు ఊతమిచ్చే ఫీచర్
- 5 లక్షల మంది కంటే తక్కువ సబ్‌స్క్రయిబర్లు ఉన్న ఛానెళ్లకు ఎక్కువ రీచ్!




జులై 18 : ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ భారత్ లో చిన్న స్థాయి కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' అనే కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా 500,000 కంటే తక్కువ సబ్‌స్క్రయిబర్లు ఉన్న ఛానెళ్లకు ఎక్కువ రీచ్ లభిస్తుంది. భారతదేశంలో 50 కోట్లకు పైగా యూట్యూబ్ వినియోగదారులు ఉన్న నేపథ్యంలో, ఈ ఫీచర్ చిన్న క్రియేటర్లకు తమ కంటెంట్‌ను విస్తృత స్థాయిలో, ఎక్కువమంది ప్రేక్షకులకు చేరవేసే అవకాశం

తరువాయి 2లో



2లో

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మసూద్ అజార్?

- ఆపరేషన్ సిందూర్ తర్వాత స్కర్దూలోని సద్‌పర రోడ్‌లో గుర్తించిన ఇంటెలిజెన్స్
- ఆ తర్వాత గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో అతని కదలికల గుర్తింపు
- ఆపరేషన్ సిందూర్‌లో 10 మంది అజార్ కుటుంబ సభ్యుల మృతి

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

2లో



## మీ తెలుగు యాడ్ నాకు బాగా నచ్చింది సర్
## ఆనంద్ మహీంద్రా ట్వీట్ పై నారా లోకేశ్ స్పందన



- ఫ్యూరియో-8 ట్రక్కులు ప్రవేశపెట్టిన మహీంద్రా గ్రూప్
- తాజాగా తెలుగులోనూ యాడ్
- ఆనంద్ మహీంద్రా తెలుగు ట్వీట్ ను పంచుకున్న మంత్రి లోకేశ్
- ఏపీలో పరిశ్రమ స్థాపించాలంటూ మహీంద్రాకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా సరికొత్త యాడ్ పై స్పందించారు. మహీంద్రా సంస్థ తాజాగా మార్కెట్లోకి ప్రవేశపెట్టిన

తరువాయి 2లో

## గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...
# గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

- ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు




అమరావతి, జూలై 18 : గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే

తరువాయి 2లో

# మీ తెలుగు యాడ్ నాకు బాగా నచ్చింది సర్ ఆనంద్ మహీంద్రా ట్వీట్ పై నారా లోకేశ్ స్పందన

(మొదటిపేజీ తరువాయి)

ఫ్యూరియో 8 ట్రక్కులకు సంబంధించిన ఆ యాడ్ తనకు బాగా నచ్చిందని లోకేశ్ వెల్లడించారు. అంతేకాదు, ఆ యాడ్ అందరినీ ఆకట్టుకునేలా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీలో ఉత్పాదన కర్మాగారం ఏర్పాటు చేయాలని మహీంద్రా సంస్థకు ఆహ్వానం పలికారు. రాష్ట్రంలోని అభివృద్ధి చెందిన ఆటోమోటివ్ ఇకోసిస్టమ్ మరియు విస్తారమైన మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవాళ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తెలుగులో చేసిన ట్వీట్ ను లోకేశ్ పంచుకున్నారు. "మీ తెలుగు యాడ్ చాలా బాగుంది సర్. ఆంధ్రప్రదేశ్ మీ వాహనాలకు పెద్ద మార్కెట్. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి రాష్ట్రంలో మహీంద్రా ఉత్పాదన కర్మాగారం ఏర్పాటు చేయండి. మా రాష్ట్రంలోని అపార అవకాశాలను పరిచయం చేయడానికి మీ బృందాన్ని ఆహ్వానిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులను హైలైట్ చేస్తూ, రాష్ట్రం ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఉందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ ప్రతిపాదనపై మహీంద్రా సంస్థ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా ఉంది.

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

కొల్లాపూర్,జులై 18(ఆర్ఎన్ఎ): పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండిరచారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండిరచిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

హైదరాబాద్,జులై 18 : హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.3040 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 201516లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జిమెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

## గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...

# గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)



ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు..మన ప్రధాని కూడా 500గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మసూద్ అజార్?

జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అజార్ నివాస ప్రాంతమైన బహవల్పూర్ నుండి 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో అతడి కదలికలను భారత నిఘా వర్గాలు గుర్తించాయి. అంతకుముందు, స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రాంతంలో రెండు మసీదులు, మదర్సాలు, ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలు ఉన్నాయి. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మరణించారు. ఆ తర్వాత అతను మొదట స్కర్దూలో కనిపించగా, ఇప్పుడు గిల్గిత్ బల్టిస్థాన్‌లో ఉన్నట్లు గుర్తించారు.మసూద్ అజార్ ఆఫ్ఘనిస్తాన్‌లో ఉండే అవకాశం ఉందని అంతకుముందు పాకిస్థాన్‌కు చెందిన పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ అన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, అజార్ తమ దేశంలో లేదని ఆయన




స్పష్టం చేశారు. భారత్ కనుక సాక్ష్యాలు సమర్పిస్తే అతన్ని అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు. హఫీజ్ సయీద్ కూడా పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడనే వార్తల్లో నిజం లేదని బిలావల్ పేర్కొన్నారు. అతను కస్టడీలో ఉన్నట్లు చెప్పారు. మసూద్ అజార్ మాత్రం ఎక్కడ ఉన్నాడో తెలియదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మసూద్ అజార్ పీవోకేలోనే ఉన్నట్లు భారత ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి.

# కంటెంట్ క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్ తీసుకువచ్చిన యూట్యూబ్

(మొదటిపేజీ తరువాయి)

కల్పిస్తుంది. 'హైప్' ఫీచర్‌లో భాగంగా, క్రియేటర్లు తమ వీడియోలను 'హైప్' చేయడానికి వినియోగదారులు ఓటు వేయవచ్చు. ఈ ఓట్ల ఆధారంగా యూట్యూబ్ అల్గారిథమ్ ఆ వీడియోలను ఎక్కువ మందికి సిఫార్సు చేస్తుంది. ఈ ఫీచర్‌లో పాల్గొనే ఛానెళ్లు కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను పాటించాలి... అంతేగాకుండా వారి వీడియోలు ఒరిజినల్ కంటెంట్ తో ఉండాలి. ఈ విధానం ద్వారా చిన్న క్రియేటర్లు అల్గారిథమ్‌లో దాగిపోకుండా, తమ పనిని ప్రదర్శించే అవకాశం పొందుతారు. ఈ ఫీచర్ భారతదేశంలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది, ఎందుకంటే భారత్ యూట్యూబ్‌కు అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి. ఇక్కడి క్రియేటర్లు విభిన్న సంస్కృతులు, భాషలు, ఆసక్తులను ప్రతిబింబించే కంటెంట్‌ను రూపొందిస్తున్నారు. ఉదాహరణకు, యషి టాంక్ వంటి క్రియేటర్లు యూట్యూబ్‌ను ఉపయోగించి తమ వ్యాపారాన్ని 30 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లతో విస్తరించారు. అలాగే, ఊర్మిళా నింబాల్కర్ వంటి క్రియేటర్లు తమ ఛానెళ్ల ద్వారా జీవనశైలి, విద్య కంటెంట్‌తో 9 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లను సంపాదించారు. యూట్యూబ్ 'హైప్' ఫీచర్ చిన్న క్రియేటర్లకు ఆర్థిక అవకాశాలను కూడా మెరుగుపరుస్తుంది. 2023 ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ రిపోర్ట్ ప్రకారం, యూట్యూబ్ భారతదేశంలో 9 లక్షల ఫుల్ టైమ్ ఉద్యోగాలకు మద్దతు ఇస్తోంది. ఈ ఫీచర్ ద్వారా క్రియేటర్లు తమ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, కొత్త వృత్తి మార్గాలను అన్వేషించవచ్చు. ఈ కొత్త ఫీచర్ భారతీయ క్రియేటర్లకు గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం కల్పిస్తూ, స్థానిక సంస్కృతిని ప్రపంచానికి చాటుతుంది.

# మెగా ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 నుండి జూలై 17, వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6,159 మంది తమ ఆధార్ నమోదు, సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్యాంప్‌లో అత్యధికంగా 3,772




మంది, భద్రాచలం క్యాంప్‌లో 801 మంది, ఇల్లందులో 714 మంది, మణుగూరులో 525 మంది, దమ్మపేటలో 347 మంది పాల్గొన్నారు. అన్ని క్యాంపులకు కలిపి మొత్తం 3,500 ఫిర్యాదులు స్వీకరించబడి పరిష్కారానికి చర్యలు చేపట్టబడ్డాయి అన్నారు. ప్రజలు ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయాలి అంటే తమ మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం, చర్ల, గుండాల, దమ్మపేట, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, టేకులపల్లి, ముల్కలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, అశ్వాపురం పినపాక, కరకగూడెం, కొత్తగూడెం, పాల్వంచ, సుజాత్‌నగర్, చండ్రుగొండ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి వంటి మండలాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు,స్కూల్ ఆధార్ టీంలు ద్వారా లభిస్తున్నాయి. కొన్ని మండలాల్లో త్వరలో ఆధార్ సేవలు ప్రారంభమవుతాయనీ అధికారులు తెలిపారు.స్కూల్ ఆధార్ టీమ్‌కు సంబంధించి ఏవైనా వివరాలు కావాలంటే జిల్లా మేనేజర్ వంశీ (ఫోన్ నంబర్: 7331115024)ను సంప్రదించవచ్చు. ప్రజలకు విజ్ఞప్తి ఏమిటంటే - మీ ఆధార్ మీ హక్కు. అందుచేత అవసరమైన అప్డేట్లు తప్పనిసరిగా చేయించుకోవాలి అని ఆధార్ సేవలపై ఫిర్యాదులు, సలహాల కోసం యు ఐ డి ఎ ఐ హెల్ప్‌లైన్ నంబర్ 1947 లేదా ఇడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ను కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .

## జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



అందోల్ (రేగోడు) ప్రజాస్ఫూర్తి: రేగుడ్ మండలంలోని పలు అభివృద్ధి పనులను నిర్వహించాలని, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని రేగోడ్ మండల వివిధ గ్రామాల నాయకులు, జహీరాబాద్ పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు సానుకూలంగా స్పందించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు, రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర్, కొత్వాన్పల్లి మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సింలు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ, పేర్కొన్నారు,

## పాల్వంచ డివిజనల్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్టు సమాచారం.ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ నేతృత్వంలోని బృందం ఆఫీసులో హాజరై, అధికారుల వద్దకు సంబంధించిన పలు రికార్డులు, ఫైళ్లను జాగ్రత్తగా పరిశీలించారు. అనుమానాస్పద లావాదేవీలపై అధికారులు నిశితంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులను కూడా ఏసీబీ అధికారులు విచారించారు. మున్సిపల్ పరిపాలనలో అక్రమాలు, ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు జరిగినట్టు విశ్వసనీయ సమాచారం.

## ఆలయ భూమిని అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోం

**: మహిళా భక్తులు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : గుడి లోపల భూమిని కూడా వదలని హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్ కె.పి. హెచ్.బి కాలనీ మూడవ రోడ్డులో ఉన్నటువంటి వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టాలని హౌసింగ్ బోర్డ్ అధికారులు చూస్తున్నారు. ఆలయ ప్రాంగణం లోపల ఉన్నటువంటి ఖాళీ స్థలానికి ప్రహరి గోడ కట్టాలని హౌసింగ్ బోర్డ్ అధికారులు రావడంతో స్థానికంగా ఉన్నటువంటి భక్తులు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

*** నీటి సమస్యని పరిష్కరించాలి,**
*** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి నిధులను కేటాయించాలి**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద విద్యార్థులకు ప్రభుత్వం కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయోగశాలలు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న పరిస్థితి కోల్పోతున్నారు అని అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని, సమస్యల వలయంగా మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం , వీటికి ప్రధాన కారణం అని అన్నారు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్. వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్. ఎం. రాహుల్.డి ప్రణయ్ మహేష్ జి.గీతాంజలి శైలు.తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ మహంకాళి అమ్మవారి రథోత్సవం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం బూడిదగడ్డ బస్తీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. అమ్మవారి గర్భాలయంలో భక్తులు ప్రత్యేక విశిష్ట పూజలు, బలిహరణ కార్యక్రమాలను నిర్వర్తించారు. అనంతరం కర్పూరహారతులతో రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. అలంకరించిన రథాన్ని ఆలయం నుంచి గణేష్ దేవాలయం వరకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు రథాన్ని అనుసరిస్తూ అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు అర్పించారు.వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు మంగళవాయిద్యాలు, డప్పులు, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. ఈ ప్రదర్శనలు రథోత్సవానికి విశేష ఆకర్షణగా నిలిచాయి. ఆదివారం భక్తులు ఘనంగా బోనాలను సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారికి విశేష భక్తి శ్రద్ధలతో బోనాలు అర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.



## నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి..

*** బి జె వై ఎమ్ రౌడీ దాడులను చూస్తూ ఊరుకోం.**
*** ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం బుధవారం రాత్రి నిరసన నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు హరీష్ ఫహీమ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలపై బి. జె. వై. ఎమ్ రౌడీల దాడులను ఖండించాలని అన్నారు. రాజ్యాంగ మూలాలు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రజలు గళం విప్పి బిజెపి ప్రభుత్వంపై ప్రతి దాడులను పూణాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతను మోసం చేస్తుందని చెప్పారు.దేశంలోని రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వం ద్వారా అందవలసిన ఫలాలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా యువతకు మొండి చేయి చూపెడుతుందన్నారు. నూతన విద్య చట్టం 2020 ద్వారా విద్యార్థులు అనేక రకాలుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాటలు చెప్పి గద్దెనెక్కిన తరువాత నిరుద్యోగుల ఉద్యోగాల ఊసే లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమాలోచనచేసి నిరుద్యోగ యువతకు రావలసిన ఉద్యోగ అవకాశాలను సత్వరమే అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, వాకపల్లి సతీష్, ఖయ్యూం, ఉపేందర్, జకీర్, సాయి, చంద్ పాషా,గిరి ప్రసాద్,సుందర్ పాల్, పారుపర్తి రాజు, రసూల్,భానోత్ శ్రీను, రణధీర్, జావీద్, రవి, వజిత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

*** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు. మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు.మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం..

*** పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ:**



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ :ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే బోనాల పండగ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేయిస్తున్నారు. శుక్రవారం ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి బి. భద్రయ్య, బి.విజయ్, మల్లేష్, పోతారాజు సన్నీ, సందీప్, ఐ డాల్స్ డెక్రెషన్ (బొమ్మలు) సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



స్టేషన్ ఘన్పూర్, ప్రజాస్ఫూర్తి : డివిజన్ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన చింత యాదమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ ముదిరాజ్ శుక్రవారం మృతురాలు చింత యాదమ్మ ఇంటికి వెళ్లి, కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం మధు, మునిగేల రమేష్,తాటికొండ రజాక్, కలకోట సమ్మయ్య మాజీ వార్డు సభ్యులు,పులి వీరయ్య, తోకల సమ్మయ్య, రామ్మళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

* రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
* కొత్తగూడెంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం
* కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని, పెద్దబాబు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



**రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా.. ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

**ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..**

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం**

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పైడా రాజేంద్ర ప్రసాద్, లోశెట్టి నాగార్జున, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు పూణేం శ్రీనివాస్, ఏనుగుల అర్జున్ రావు, కొల్లు పద్మ, యాసారపు నర్సింహారావు, పాక్స్ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, జాలే జానకి రెడ్డి, రైల్వే, టెలికాం, ఆర్టిఏ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, డీసీసీ మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్ పాషా, స్థానిక ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాలకు స్థానిక ఇంచార్జిలుగా నియమితులైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, 4 మండలాల నుండి సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, చిన్నం బాలరాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కానుగు బాలరాజు, మెట్టు మహేశ్వర్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, సతీష్ గౌడ్, అతహర్ పాషా, బొంగు మల్లేష్ గౌడ్, కొయ్యడ శేఖర్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, మున్నా, చెవగోని మహేష్ గౌడ్, చింతల మహిపాల్ రెడ్డి, గోశిక భాస్కర్, బండ్ల శ్రీకాంత్, కానుగు శివ, ఆరుట్ల లింగస్వామి, ఊదరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : గత పార్లమెంట్ సమావేశాలలో ఘట్కేసర్ నుండి యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ కు పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించి నిధులు విడుదల చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని భువనగిరి ఎంపీ గట్టిగా కొట్లాడడం జరిగింది దానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎంఎంటీఎస్ కు కావలసిన మొత్తం 412 కోట్లు కేంద్రం భరించి పనులు పూర్తి చేస్తామని మొదటి దశలో 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి లేఖ పంపడం జరిగింది భువనగిరి జిల్లా ప్రజలు ఎప్పటికీ మరిచిపోని విధంగా ఎంఎంటీఎస్ రైలు భువనగిరికి తెచ్చే విధంగా నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు భువనగిరి జిల్లా ప్రజలు ఎప్పటికీ మీకు రుణపడి ఉంటారు అని హీరే కార్ శ్రీను పేర్కొన్నారు

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది

* ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రజా స్ఫూర్తి : ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ నందు అహార భద్రత కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజా పాలన లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఆలేరు నియోజకవర్గంలో కొత్తగా 5,600 రేషన్ కార్డులు మంజూరీ చేయడం జరిగిందని,15,632 యూనిట్లు మొత్తం 18,640 మంది సుమారు ఆలేరు నియోజకవర్గంలోనే 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు, ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యం తో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం అవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెల లోనే రైతులకు రైతు భరోసా ఇచ్చామన్నారు. భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతులు సన్న రకం వడ్లు పండించిన వారికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామన్నారు. అవే సన్న బియ్యం రైస్ మిల్లులకు తరలించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణంలో అమలవుతున్నాయన్నారు. అందులో భాగంగా ముఖ్యంగా మహిళలకు



అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి దారులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. జిల్లాలో 1/4 శాతం ఆలేరు నియోజకవర్గ లబ్ధిదారులకే కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే తొందరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపడుతారో వారికి ఆలేరు శాసనసభ్యులు నూతన వస్త్రాలు గొర్రె పొట్టేలు అందించడం ఎంతో అభినందనీయం అని అందుకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా కొత్తగా అప్లై చేసుకోవాలన్నా, కొత్తగా పెళ్లి అయిన వారు, నమోదు చేసుకోవాలన్న పిల్లల పేర్లు నమోదు చేసుకోవాలన్నా, ఇంకా ఎవరైనా చేసుకోపోతే ఎప్పుడైనా అప్లై చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఆలేరు,మోత్కూరు మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,విమల వెంకటేష్,ఆర్డీఓ కృష్ణారెడ్డి,ఆలేరు నియోజక వర్గం తహసీల్దార్ లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

## లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామికి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి, ప్రజా స్ఫూర్తి : అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అఖిల భారతీయ న్యాయవాదుల సంయుక్త ఆదివాక మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి విశిష్ట అతిథిగా పాల్గొన్న సందర్భంగా ముఖ్య అతిథి హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగన్ కేక్ కటింగ్ చేసి అనంతరం న్యాయవాదులకు సన్మాన కార్యక్రమం లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులో ప్రాక్టీస్ చేయుచునే అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక చైతన్య రావాలని కృషి చేస్తున్న న్యాయవాది నర్రి స్వామిని సన్మానించడం చాలా సంతోషకరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా న్యాయవాదులకు రక్షణ కల్పించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదిగా ప్రాక్టీస్ లో



ఉన్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ రాజు హైకోర్టు న్యాయవాది అంబేద్కర్, నరసింహ, బట్టు సాయి యాదవ్, ప్రవీణ్, తరుణ్, అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## వర్షం ఎఫెక్ట్.. విద్యుత్ సరఫరాలో అంతరాయం

గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గాను పలు ప్రాంతాల్లో దాదాపు 270 ఫీడెర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు ఒక్కసారిగా చెట్లు కూలడం కారణంగా ఈ అంతరాయం ఏర్పడింది. సుమారుగా దాదాపు 200 ఫీడర్ల పరిధిలో అరగంట వ్యవధిలో విద్యుత్ సరఫరాను అధికారులు, సిబ్బంది పునరుద్ధరించారు. కాగా, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు పడడంతో పాటు ఇతర సమస్యలతో సరఫరా పునరుద్ధరణలో కొంత సమయం ఎక్కువ తీసుకుంది. అయితే మెహదీపట్నం, అమీర్‌పేట్ మలక్ పేట్, హబ్సిగూడ, రామ్ నగర్ వంటి కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లలో సాంకేతిక లోపం కారణంగా సరఫరా పూర్తిగా నిలిచింది. ఈ క్రమంలో అధికారులు స్పందించి అన్ని ఫీడర్లలో విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకొచ్చారు. డీటీఆర్ స్థాయిలో నమోదైన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాల్సిందిగా దక్షిణ తెలంగాణ విద్యుత్‌పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్‌ఫరూఖీ క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో పునరుద్ధరణ పనులు వేగంగా జరిగాయని తెలిపారు.ల



## హోండా షోరూంలోకి వరదనీరు.. చిక్కుకున్న 80 మంది సిబ్బంది

అకాల వర్షం హైదరాబాద్ ప్రజలను అతలా కుతలం చేసింది. ఎక్కడికక్కడ రోడ్లపైకి వర్షం నీరు చేరి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగించింది. ముఖ్యంగా హైదరాబాద్ రసూల్‌పురలోని 'పైగా' కాలనీ విమాన నగర్‌లో భారీ వర్షంతో ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో



సుమారు 30 మంది కార్మికులు అందులోనే చిక్కుకున్నారు. రక్షించాలంటూ పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం అందించారు. రంగంలోకి దిగిన హైడ్రా, పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. షోరూమ్ వెనుకవైపు నుంచి కార్మికులను తరలించారు. కొందరిని బోట్ల ద్వారా పోలీస్ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

# రోడ్ల నిర్మాణాలకు అటవీ భూమి సేకరణ పనులు పూర్తి చేయాలి

* **భూసేకరణకు పరిహారంగా ఇచ్చే నిధులను సిద్ధం చేసుకోవాలి**
* **రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



రోడ్ల నిర్మాణాలకు అటవీ భూమి సేకరణ పనులు పూర్తి చేయాలని అధికారులకు రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. మేడ్చల్‌జిల్లా లోని బాచుపల్లి గండిమైసమ్మ వరకు ఆరు వరసల రోడ్డుతో పాటు బహదూర్ పల్లి నుంచి దూలపల్లి మీదుగా కొంపల్లి వరకు సాగే రహదారి నిర్మాణాలకు అటవీ భూమి బదలాయింపుపై రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం నాడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అటవీశాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ సువర్ణ, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ నవాజ్, జిహెచ్ ఎంసీ అదనపు కమిషనర్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్, మేడ్చల్‌జిల్లా అదనపు కలెక్టర్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన అటవీ భూమి, ఫారెస్టేతర స్థలాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన జరిగే విధంగా యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. అటవీశాఖకు చెందిన 19 ఎకరాల భూమి అప్పగింతకు సంబంధించి మొదటి దశ ఫార్మాలిటీస్ అన్నీ గడువులోగా అయ్యేలా చూడాలని ఆదేశించారు. స్థానికులకు చెందిన భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపులో మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. భూసేకరణకు పరిహారంగా ఇచ్చే నిధులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే 8 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా బహదూర్ పల్లి నుంచి కొంపల్లి రోడ్డులో అటవీ భూమి బదలాయింపునకు సంబంధించి స్టేజ్ 1 ప్రక్రియ పూర్తయిందని ఫారెస్ట్ అధికారులు మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. బాచుపల్లి గండిమైసమ్మ రోడ్డు నిర్మాణానికి అవసరమైన అటవీ భూమి ట్రాన్స్‌ఫర్ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. సుభాష్ నగర్ పైపు లైన్, సెంట్ యాన్స్ స్కూల్ రోడ్డు నిర్మాణం పనులను కూడా పూర్తి చేయాలని రెవిన్యూ, మున్సిపల్ అధికారులను శ్రీధర్ బాబు ఆదేశించారు.



## లోడింగ్... 2028లో రప్పా రప్పా వడ్డీతో సహా చెల్లిస్తాం: ఖమ్మంలో కేటీఆర్ ఫ్లెక్సీ

* **ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్**
* **కార్యకర్తల సమావేశంలో కనిపించిన ఫ్లెక్సీ**
* **తలపాగా కట్టిన కేటీఆర్ ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు**
* **కాంగ్రెస్ నాయకులకు వడ్డీతో సహా చెల్లిస్తామని వ్యాఖ్య**

ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంబంధించిన ఒక ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "లోడింగ్ 3.0" అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు కేటీఆర్ ఫొటోతో ఆ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. "3.0 లోడింగ్.. 2028లో రప్పా రప్పా.. కాంగ్రెస్ నాయకులకు వడ్డీతో సహా చెల్లిస్తాం" అనే నినాదంతో తలపాగా కట్టిన కేటీఆర్ ఫొటోను ఆ ఫ్లెక్సీలో ముద్రించారు. పలువురు కార్యకర్తలు ఆ ఫ్లెక్సీతో సమావేశంలో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కేటీఆర్ ఈరోజు ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ వంద సీట్లలో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖతమవుతుందని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి లాంటి దుర్మార్గులు ఉంటారని అంబేద్కర్ కూడా ఊహించలేకపోయారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రతి ఒక్కరినీ, ప్రతి రంగాన్ని మోసం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి దెబ్బకి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారు

* **ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**
* **మూడోసారి అధికారంలోకి వచ్చి కేసీఆర్ కుటుంబం దోచుకోవాలని కలలు కన్నదని ఆరోపణ**
* **కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయాడన్న చామల**
* **కేటీఆర్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ఆరోపించిన ఎంపీ**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకోవచ్చని కలలు కన్న కేసీఆర్ కుటుంబానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలిందని అన్నారు. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించింది ఎవరని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాట్లాడిన దాంట్లో తప్పేముందో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీని నడిపారని, మంత్రులకే తెలియకుండా గతంలో జీవోలు చేశారని ఆరోపించారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఢిల్లీకి పిలిపించిందని, నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు రప్పించినట్లు ప్రెస్ నోట్ కూడా విడుదల చేసిందని తెలిపారు. కానీ దానిని పక్కన పెట్టి బనకచర్ల గురించి మాట్లాడారని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

* **చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి**
* **ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న**
* **మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా**



చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని... మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది: సీపీఐ నారాయణ

* **తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ**
* **తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య**
* **బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనన్న నారాయణ**



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు. బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనని నారాయణ చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని అన్నారు. తొలుత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని అన్నారు. ఇది రూ. 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని... రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్పారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు.

## లోకేశ్ నీలాగా చదువు లేని వాడు కాదు... రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

* **లోకేశ్ పక్క రాష్ట్ర మంత్రి.. తమ్ముడి లాంటి వారన్న కేటీఆర్**
* **నాపై చేసే ఆరోపణలకు ఆధారాలు బయటపెట్టాలన్న కేటీఆర్**
* **రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం లేదని ఎద్దేవా**



ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తనకు మంచి మిత్రుడు అని, ఆయనతో మంచి సంబంధాలు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తాను లోకేశ్‌ను కలిశానని చెబుతున్నారని, కానీ అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కలిసినా తప్పేమిటని ప్రశ్నించారు. లోకేశ్ పక్క రాష్ట్ర మంత్రి అని, తమ్ముడి లాంటి వాడని అన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ ను కేటీఆర్ రహస్యంగా కలిశాడంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "నేనేదో లోకేశ్‌ను అర్ధరాత్రి కలిశానట. నేను ఏం చేసినా బాజాప్తా చేస్తాను. అయినా లోకేశ్ నీలాగ ఏమైనా అంతర్రాష్ట్ర దొంగనా? లోకేశ్ ఏమైనా నీలాగా సంచులు మోసిన వ్యక్తా? లోకేశ్ నీలా చదువు రాని వాడు కాదు కదా" అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "లోకేశ్ మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా.. నేనేదో గూండానో, దావూద్ ఇబ్రహీంనో చీకట్లో కలిసినట్లు డైలాగ్‌లు ఏందిరా హౌలా?" అంటూ దుయ్యబట్టారు. నేను దొంగనేమీ కలవలేదని, అయినా నీలా ఢిల్లీలో లోఫర్ రాజకీయాలు చేయడం లేదని విమర్శించారు. చీకట్లో వెళ్లి అమిత్ షా కాళ్లు పట్టుకుంటున్నానా, మోదీకి ప్రణమిల్లుతున్నానా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా పాలన గురించి తెలుసుకోవాలంటే బీఆర్ఎస్‌ను, దోపిడీ గురించి తెలుసుకోవాలంటే మాత్రం మీ వద్దకు రావాలని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని, చివరకి గుండు సూదంత ఆధారం కూడా చూపలేకపోయారని విమర్శించారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే తనకు సంబంధం అంటగట్టడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారికి ధైర్యం ఉంటే, ఆ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్నో నిరాధార ఆరోపణలు చేశారని, వాటిలో ఎటువంటి వాస్తవం లేదని కేటీఆర్ అన్నారు. తాను ఏం పని చేసినా బాహాటంగానే చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత 20 నెలల కాలంలో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేశారు తప్ప, రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. తన విషయానికి వచ్చేసరికి ఒకసారి డ్రగ్స్ అంటారని, మరోసారి కారు రేసింగ్ అంటారని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చేస్తున్న నిరాధార వ్యాఖ్యల వల్ల యూట్యూబర్లకు తప్ప ఎవరికీ లాభం లేదని కేటీఆర్ అన్నారు. ప్రజలు గాసిప్స్ మాయలో పడి ఆరు గ్యారెంటీలను మరిచిపోతున్నారని ఆయన అన్నారు. బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన భేటీలో బనకచర్ల అంశం ప్రస్తావనకు రాలేదని ముఖ్యమంత్రి అబద్ధం చెప్పారని ఆయన అన్నారు. అంతేకాకుండా, చంద్రబాబుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. 420 హామీలపై కాంగ్రెస్ పార్టీతో ఫుట్‌బాల్ ఆడటం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. కార్ల షోరూంలోకి నీళ్లు వచ్చి చిక్కుకుపోయిన సిబ్బంది!

* **ఉప్పల్-హబ్సిగూడ, మియాపూర్-గచ్చిబౌలి మార్గాల్లో నిలిచిన నీరు**
* **పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్**
* **రాత్రి పది గంటల వరకు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం**



హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయ మయ్యాయి. ఉప్పల్ హబ్సిగూడ, మియాపూర్ గచ్చిబౌలి మార్గాల్లో, వివిధ కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గచ్చిబౌలి బయోడైవర్సిటీ నుంచి ఐకియా మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైటెక్ సిటీ నుంచి కేపీహెచ్‌బీ మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కార్లు నీట మునిగాయి. మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మలక్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. నాలాల నుంచి మురుగు నీరు ఉప్పొంగుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో రాత్రి పది గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

**కార్ల షోరూంలో చిక్కుకున్న సిబ్బంది**

భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది ఉద్యోగులు వరదలో చిక్కుకుపోయారు. తమను రక్షించాలని పోలీసులు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూం సిబ్బంది సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన హైడ్రా వారిని వెనుక వైపు నుంచి రక్షించారు. చిన్న పడవలలో వారిని బయటకు తీసుకువచ్చారు.

# ఆ సమయంలో శాకాహారమే విక్రయించాలి... ఘజియాబాద్ కేఎఫ్‌సీ వద్ద హిందూ రక్షా దళ్ నిరసన

* ఉత్తర భారతదేశంలో కాంవర్ యాత్ర
* ఘజియాబాద్ రెస్టారెంట్లలో శాకాహారమే అమ్మాలంటున్న హిందూ రక్షా దళ్
* నాన్-వెజ్ విక్రయాలతో భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దని స్పష్టీకరణ



హిందువులకు పరమ పవిత్రమైన కాంవర్ (కావడి) యాత్ర సమయంలో నాన్‌వెజ్ ఆహార విక్రయాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ హిందూ రక్షా దళ్ సభ్యులు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని కేఎఫ్‌సీ రెస్టారెంట్ వద్ద నిరసన తెలిపారు. కాంవర్ యాత్ర సమయంలో ఘజియాబాద్‌లోని అన్ని రెస్టారెంట్లు, హోటళ్లలో శాఖాహార ఆహారం మాత్రమే అందించాలని ఈ సంస్థ సభ్యులు కోరారు. ఈ పవిత్ర యాత్ర సమయంలో నాన్‌వెజ్ ఆహారం విక్రయించడం మతపరమైన సెంటిమెంట్స్‌ను గాయపరుస్తుందని హిందూ రక్షా దళ్ నాయకులు వాదించారు. వారు స్థానిక అధికారులను కలిసి, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కాంవర్ యాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొనడం, ఈ సమయంలో శాఖాహార ఆహారం మాత్రమే తీసుకోవడం సంప్రదాయంగా ఉందని వారు పేర్కొన్నారు. అందుకు రెస్టారెంట్ యాజమాన్యాలు కూడా సహకరించాలని స్పష్టం చేశారు.

**కాంవర్ యాత్ర గురించి...**

కాంవర్ యాత్ర అనేది హిందూ మతంలోని శైవ భక్తులు చేపట్టే ఒక పవిత్రమైన యాత్ర, ఇది సాధారణంగా శ్రావణ మాసంలో (జూలై ఆగస్టు) జరుగుతుంది. ఈ యాత్రలో లక్షలాది మంది భక్తులు (కాంవరియాలు) గంగా నది నుండి పవిత్ర జలాన్ని సేకరించి, దానిని కావడిలో రెండు కుండలలో ఉంచి భుజాలపై మోస్తూ నడుస్తారు. ఈ జలాన్ని వారు తమ సమీప శివాలయాలలో శివలింగంపై అభిషేకం చేయడానికి తీసుకెళతారు. ఈ యాత్ర ఉత్తర భారతదేశంలో, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో విస్తృతంగా నిర్వహిస్తుంటారు.

## ఆపరేషన్ సిందూర్ దెబ్బ... రెండు నెలలుగా ఎయిర్‌పోర్టు మూసివేత

* రెండు నెలలు గడుస్తున్నా తెరుచుకోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్
* వరుసగా మూడోసారి నోటమ్ జారీ చేసిన పాకిస్థాన్
* ఆగస్ట్ 5 వరకు రన్ వే మూసి ఉంటుందని వెల్లడి




పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఆపరేషన్ జరిగి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ వద్ద ఉన్న రన్‌వే ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. ఈ ఎయిర్‌పోర్టు మూసివేతను మూడోసారి పొడిగించింది. ఆగస్ట్ 5 వరకు రన్‌వే మూసివేసి ఉంటుందని పాకిస్థాన్ తాజాగా నోటమ్ విడుదల చేసింది. విమానయాన కార్యకలాపాలు అందుబాటులో ఉండవని పేర్కొంది. అయితే మూసివేతకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మే 10న భారత్ దాడి చేసిన నేపథ్యంలో తొలి నోటమ్ జారీ అయింది. దాంతో పంజాబ్ ప్రావిన్సులో ఉన్న ఈ వ్యూహాత్మక ఎయిర్‌బేస్ ఒక వారం పాటు అందుబాటులో ఉండదని ప్రకటించింది. ఆ తర్వాత గత నెల నాలుగో తేదీన రెండో నోటమ్ జారీ చేసింది. మూసివేతను జులై 4 వరకు పొడిగించింది. తాజాగా ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించింది.

## 'అవర్ వాటర్' బాటిళ్లలో విషం.. నీళ్లు తాగి మృతి చెందిన నలుగురు రష్యా సైనికులు

* రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో ఫ్రంట్ లైన్‌లోని సైనికులు మృతి
* ఈ నీళ్లు తాగిన మరికొందరు సిబ్బంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని కథనాలు
* విషం కలిపిన నీటి బాటిళ్ల వెనుక ఉక్రెయిన్ ఉండవచ్చని రష్యా అనుమానం
* రష్యా అసత్య ప్రచారం చేస్తోందని ఉక్రెయిన్ ఆగ్రహం



ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాకు కొత్త సమస్య వచ్చి పడింది. తమ సైనికులు విషం కలిపిన నీళ్లు తాగి మృతి చెందుతున్నట్లు రష్యా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇటీవల రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఫ్రంట్ లైన్‌లో ఉన్న నలుగురు సైనికులు తోటి వారి ముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లు తాగడం వల్లే వారు మృతి చెందినట్లు గుర్తించారు. అలాగే, ఇదే నీళ్లు తాగిన చాలామంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద రష్యా ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. క్రిమియాలోని సిమఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. అయితే ఈ బాటిళ్లను ఎవరు పంపించారు? సైనికుల చేతికి ఎలా వచ్చాయి? వాటిలో విషం ఎవరు కలిపారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు క్రిమియా వర్గాలు వెల్లడించాయి. విషం కలిపిన కుట్ర వెనుక ఉక్రెయిన్ ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టడానికి మాస్కో అసత్య ప్రచారం చేస్తోందని ఉక్రెయిన్ చెబుతోంది.

## ప్రముఖ తమిళ దర్శక నటుడు కన్నుమూత

* అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన వేలు ప్రభాకరన్
* ఆయన వయసు 68 సంవత్సరాలు
* 2017లో రెండో పెళ్లి చేసుకున్న ప్రభాకరన్



కోలీవుడ్ లో విషాదం నెలకొంది. ప్రముఖ దర్శక నటుడు వేలు ప్రభాకరన్ కన్నుమూశారు. ఆయన వయసు 68 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న కన్నుమూశారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. 1980లో వచ్చిన 'ఇవర్గళ్ విత్యసామానవర్గళ్' చిత్రం ద్వారా సినిమాటోగ్రాఫర్ గా పరిచయమయ్యారు. 'నాలయ మనిదన్' సినిమాతో దర్శకుడిగా మారారు. తన సినిమాల ద్వారా సున్నితమైన అంశాలను ఆయన టచ్ చేసేవారు. నటుడిగా కూడా ఆయన మెప్పించారు. పలు చిత్రాల్లో నటించారు. చివరగా గత ఏడాది విడుదలైన 'గజన' మూవీలో ఆయన కనిపించారు. 'కదల్ కాదై' సినిమాలో తనతో కలిసి నటించిన షిర్లే దాస్ ను ఆయన 2017లో రెండో పెళ్లి చేసుకున్నారు. దర్శకనటి జయాదేవి ఆయన మొదటి భార్య.

## నా కుమారుడికి బర్త్ డే గిఫ్ట్ ఇచ్చినందుకు ప్రధానికి థ్యాంక్స్

* ఛత్తీస్ గఢ్ లో లిక్కర్ స్కాం
* నేడు మాజీ సీఎం భూపేష్ బఘేల్ నివాసంలో ఈడీ సోదాలు
* బఘేల్ తనయుడు చైతన్య అరెస్ట్
* ఘాటుగా స్పందించిన భూపేష్ బఘేల్



ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్‌ను శుక్రవారం నాడు అరెస్టు చేసింది. భిలాయ్‌లోని బఘేల్ నివాసంపై ఈడీ నిర్వహించిన తాజా సోదాల తర్వాత ఈ అరెస్టు జరిగింది. ఈ కేసు మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించినది. ఇది 2019 నుంచి 2022 వరకు భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగినట్లు ఈడీ ఆరోపిస్తోంది. శుక్రవారం ఉదయం భిలాయ్‌లోని బఘేల్ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది, ఈ సమయంలో భూపేష్ బఘేల్ కూడా అక్కడే ఉన్నారు. ఈ రైడ్‌లు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎమ్ఎల్ఎ) కింద నిర్వహించగా, ఇందులో తాజా ఆధారాల ఆధారంగా చైతన్యను అరెస్టు చేశారు. కాగా, తన కుమారుడ్ని అరెస్ట్ చేయడంపై భూపేష్ భఘేల్ ఘాటుగా స్పందించారు. మోదీ, అమిత్ షా ఇచ్చే ఇటువంటి కానుకలు ప్రజాస్వామ్య ప్రపంచంలో మరెవ్వరూ ఇవ్వలేరు అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. "గతంలో నా పుట్టినరోజు నాడు ఈ ఇద్దరు నేతలు ఈడీ అధికారులను నా సలహాదారు ఇంటిపైనా, ఇద్దరు ఓఎస్డీల ఇళ్లపైనా దాడులకు పంపించారు. ఇప్పుడు నా కుమారుడి పుట్టినరోజు నాడు నా ఇంటిపై దాడులకు అధికారులను పంపించారు. అరెస్ట్ చేయడం ద్వారా నా కుమారుడికి బర్త్ డే గిఫ్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు ప్రధాని మోదీ గారూ" అంటూ ఘాటుగా స్పందించారు.

## రాహుల్, మల్లికార్జున ఖర్గేలపై పోలీసులు చర్యలు తీసుకుంటారు

* రాహుల్ వ్యాఖ్యల కారణంగా ఆక్రమణదారులు రెచ్చిపోయారన్న హిమంత
* కబ్జాదారులకు అక్కడే ఇళ్లు నిర్మిస్తామని రాహుల్ అంటున్నారని మండిపాటు
* గాంధీల కోసం జైళ్లు ఎదురు చూస్తున్నాయని వ్యాఖ్య



అవినీతి కేసుల్లో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ జైలుకు వెళతారంటూ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై హిమంత తాజాగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యల కారణంగా తమ రాష్ట్రంలోని ఆక్రమణదారులు రెచ్చిపోయి పోలీసుల పైనే దాడి చేశారని అన్నారు. అటవీ ప్రాంతంలో ప్రజలు స్థిరపడేందుకు కుదరదని... కానీ, అటవీ ప్రాంతాన్ని కబ్జా చేసిన వారికి అదే స్థలంలో పునరావాసం కల్పిస్తామని, ఇళ్లు నిర్మిస్తామని రాహుల్ హామీ ఇచ్చారని ఆరోపించారు. రాహుల్ ప్రసంగాల కారణంగా రాష్ట్రంలోని ఆక్రమణదారులు రెచ్చిపోయారని, పోలీసుల పైనే దాడి చేశారని చెప్పారు. తమ ప్రసంగాలతో హింసను ప్రేరేపించినట్టు తేలితే రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలపై పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇప్పటికే ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు చెందిన ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకుందని చెప్పారు. గాంధీల కోసం జైళ్లు ఎదురు చూస్తున్నాయని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎంకు షాక్.. కుమారుడిని అరెస్టు చేసిన ఈడీ

* మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో చైతన్య అరెస్టు
* ఈ కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు
* అధికారులకు సహకరించకపోవడంతో అదుపులోకి తీసుకున్న ఈడీ





ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈరోజు అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు, అనంతరం చైతన్యను అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ, మద్యం సిండికేట్‌కు రూ. 2 వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేపట్టారు. చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఈడీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు.

## ఢిల్లీలో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు

* స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు
* పాఠశాల తరగతి గదుల్లో పేలుడు పరికరాలంటూ బెదిరింపు మెయిల్స్
* పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో పెట్టినట్లు లేఖ
* ఢిల్లీలో బెదిరింపు మెయిల్స్ రావడం వారంలోనే ఇది మూడోసారి




దేశ రాజధాని ఢిల్లీలోని 20కి పైగా పాఠశాలలకు ఈ రోజు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఆయా స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన స్కూళ్లలో సివిల్ లైన్స్‌లోని సెయింట్ గ్జావియర్స్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, రోహిణిలోని అభినవ్ పబ్లిక్ స్కూల్, ద సావిరిన్ స్కూల్ ఉన్నాయి. పోలీసుల కథనం ప్రకారం, బాంబు బెదిరింపు లేఖలో... "హలో. నేను పాఠశాల తరగతి గదుల్లో అనేక పేలుడు పరికరాలను (ట్రినిట్రోటోలుయెన్) ఉంచానని మీకు తెలియజేస్తున్నాను. పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో చాలా జాగ్రత్తగా దాచిపెట్టాను. మీలో ప్రతి ఒక్కరినీ నేను ఈ ప్రపంచం నుంచి తుడిచివేస్తాను. ఒక్క ఆత్మ కూడా బ్రతకదు. నేను ఆ వార్తలను చూసినప్పుడు సంతోషంగా నవ్వుతాను. తల్లిదండ్రులు పాఠశాలకు రావడం.. వారి పిల్లల ఛిద్రమైన శరీరాలను చూసి ఏడవడం చూస్తాను. మీరందరూ బాధపడటానికి అర్హులు. నాకు నిజంగా నా జీవితం అసహ్యమే. తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను. నా గొంతు కోసుకుంటాను, నా మణికట్టును కోసుకుంటాను. నాకు నిజమైన సహాయం ఎప్పుడూ అందలేదు. మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు ఇలా ఎవరూ పట్టించుకోలేదు. ఎవరూ పట్టించుకోరు కూడా. నిస్సహాయ మానవులకు మందులు ఇవ్వడం గురించి మాత్రమే మీరు శ్రద్ధ వహిస్తారు. ఆ మందులు మీ అవయవాలను నాశనం చేస్తాయని, బరువు పెరగడానికి కారణమవుతాయని మనోరోగ వైద్యులు మీకు ఎప్పుడూ చెప్పరు. మానసిక మందులు వారికి సహాయపడతాయని మీరు ప్రజలను ఆలోచించేలా చేస్తారు. కానీ వారు అలా చేయరు. వారు అలా చేయరనడానికి నేను ప్రత్యక్ష రుజువును. మీరందరూ దీనికి అర్హులు. మీరు నాలాగే బాధపడటానికి అర్హులు" అని లేఖలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# అంబానీ చేతికి మరో దిగ్గజ సంస్థ!

## ఇక ఆ మార్కెట్‌లోనూ రిలయన్స్‌కు తిరుగులేనట్లే..




**ముంబై:** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో తన ఆధిపత్యాన్ని చాటుతూ.. దిగ్గజ సంస్థ కెల్విసేటర్‌ను రిలయన్స్ రిటైల్ కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు అసమానమైన విలువ, ఎంపికను అందించడం ద్వారా కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగం భవిష్యత్తును రూపొందించడంలో రిలయన్స్ రిటైల్ నిబద్ధతకు ఈ కొనుగోలు నిదర్శనంగా నిలిచింది. ఒక శతాబ్దానికి పైగా నమ్మకం, ఆవిష్కరణలకు పర్యాయపదంగా ఉన్న బ్రాండ్ కెల్విసేటర్, ప్రపంచవ్యాప్తంగా గృహ వినియోగం కోసం ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్‌కు మార్గదర్శకత్వం వహించింది. భారతదేశంలో ఇది 1970, 80లలో "ది కూలెస్ట్ వన్" అనే చిరస్మరణీయ ట్యాగ్‌లైన్‌తో ఐకానిక్ హోదాను సాధించింది. దాని అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ పనితీరు, శాశ్వత నాణ్యత, అసాధారణ విలువకు ఇప్పటికీ మంచి ఆదరణ ఉంది.

కెల్విసేటర్ గొప్ప ఆవిష్కరణల వారసత్వాన్ని రిలయన్స్ రిటైల్ విస్తారమైన, అసమానమైన రిటైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించడం ద్వారా కంపెనీ గణనీయమైన వినియోగదారు విలువను అన్‌లాక్ చేయడానికి, భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం గృహోపకరణాల మార్కెట్‌లో వృద్ధిని వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినర్జీ ప్రతి భారతీయ గృహానికి అధిక-నాణ్యత, ప్రపంచవ్యాప్తంగా బెంచ్‌మార్క్ చేయబడిన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చేస్తుందనడంలో సందేహం లేదు. "సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం, అర్థవంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడం ద్వారా ప్రతి భారతీయుడి విభిన్న అవసరాలను తీర్చడమే మా లక్ష్యం" అని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా ఎం అంబానీ అన్నారు. "కెల్విసేటర్ కొనుగోలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది, ఇది భారతీయ వినియోగదారులకు విశ్వసనీయ ప్రపంచ ఆవిష్కరణల సమర్పణను గణనీయంగా విస్తృతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. దీనికి మా సాటిలేని స్థాయి, సమగ్ర సేవా సామర్థ్యాలు, మార్కెట్-లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా శక్తివంతంగా మద్దతు లభిస్తుంది." అని అన్నారు.

# ఒక్కో షేరుకు రెండు ఫ్రీ..

## వాటాదారులకు పతంజలి ఫుడ్స్ బంపర్ ఆఫర్..




**న్యూఢిల్లీ:** పతంజలి గ్రూప్ తన పెట్టుబడిదారులకు బంపర్ గిఫ్ట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను వాటాదారులకు ఇస్తామని ప్రకటించింది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వాలని బోర్డు సిఫార్సు చేసింది. అంటే కంపెనీలో 1 షేర్ కొంటే రెండు షేర్లు ఫ్రీగా లభిస్తాయి. కంపెనీ త్వరలో రికార్డ్ తేదీని ప్రకటిస్తుంది. రికార్డు డేట్ నాటికి ఎవరి దగ్గర అయితే పెయిడ్ అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారు బోనస్ షేర్లను పొందవచ్చు. రెండు నెలల్లో ఈ బోనస్ షేర్లను జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి, మార్కెట్లో కంపెనీ వాటాల లిక్విడిటీని పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బోనస్ షేర్ల ప్రకటనతో కంపెనీ షేర్లు స్వల్ప లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా కంపెనీ దాదాపు 72,50,12,628 కొత్త షేర్లను కంపెనీ జారీ చేస్తుంది. బోనస్ తర్వాత కంపెనీ మొత్తం షేర్ క్యాపిటల్ రూ.145 కోట్ల నుంచి రూ.217.50 కోట్లకు పెరుగుతుంది. పతంజలి ఫుడ్స్ యొక్క నికర లాభం మార్చి 2025 త్రైమాసికంలో 74శాతం పెరిగి.. 358.53 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ. 206.31 కోట్లుగా ఉంది. కంపెనీ నిర్వహణ ఆదాయం కూడా రూ.9,744.73 కోట్లకు పెరిగింది. గతేడాది ఇది రూ.8,348.02 కోట్లుగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర లాభం రూ. 1,301.34 కోట్లుగా ఉంది. గతేడాది 765.15 కోట్ల కంటే ఇది ఎక్కువ. ఇక మొత్తం దాయం రూ.34,289.40 కోట్లుగా ఉంది. గతేడాది ఇది రూ.31,961.62 కోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ గత ఏడాదిలో 19శాతం కంటే ఎక్కువ లాభపడగా.. ఇప్పుడు రూ.1,862.35 వద్ద ట్రేడవుతోంది. అయినప్పటికీ ఇది ఇప్పటికీ దాని 52 వారాల గరిష్ట స్థాయి స్థాయి కంటే దాదాపు 8శాతం తక్కువగా ఉంది.

### బోనస్ షేర్లు అంటే ఏమిటి?

బోనస్ షేర్లు అంటే కంపెనీ తన ప్రస్తుత వాటాదారులకు ఉచితంగా ఇచ్చే అదనపు షేర్లు. ఈ షేర్లు కంపెనీ నిల్వల నుండి ఇవ్వబడతాయి. ఇది కంపెనీ మొత్తం షేర్ల సంఖ్యను పెంచుతుంది. షేర్ ధర అదే నిష్పత్తిలో తగ్గుతుంది. కానీ కంపెనీ మొత్తం విలువ అలాగే ఉంటుంది. ఇది కంపెనీ మంచి ఆర్థిక స్థితిని సూచిస్తుంది.

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది.

# సెమీ ఫైనల్లో అర్జున్

## ప్రజ్ఞానందకు ఊహించని ఓటమి..






**న్యూయార్క్:** ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి విశ్వ వేదికపై మరోసారి తన తడాఖా చూపించాడు. ప్రతిష్ఠాత్మక ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో అదరగొడుతున్న అతడు దర్జాగా సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లాస్ వేగాస్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో ఉజ్బెకిస్థాన్ స్టార్ నొద్రిబెక్ అబ్దుసత్రోవ్‌ను తెలంగాణ కుర్రాడు చిత్తు చేశాడు. అయితే.. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి రెట్టించిన ఉత్సాహంతో క్వార్టర్స్ చేరిన ప్రజ్ఞానంద మాత్రం అనూహ్యంగా టైటిల్ రేసులో వెనకబడ్డాడు. తన సూపర్ ఆటతో అందర్నీ అబ్బురపరుస్తున్న అర్జున్..

ముచ్చెమటలు పట్టించిన ప్రజ్ఞానంద సెమీస్ బెర్తు సాధించలేకపోయాడు. క్వార్టర్స్‌లో అతడు కరౌనా చేతిలో 3-4తో పరాజయం చెందాడు. దాంతో, టైటిల్ రేసు నుంచి వైదొలిగాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్లు లెవొన్ అరొనియన్, హన్స్ మొకే నీమన్‌లు సెమీస్‌లో బరిలో నిలిచారు.

ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లోనూ మెరిశాడు. నొద్రిబెక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తూ 1.5-0.5తో గెలుపొందాడు. తన వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రత్యర్థిని మట్టికరిపించి సెమీస్‌లో అడుగుపెట్టి టైటిల్ వేటకు అడుగు దూరంలో నిలిచాడు. గత మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌కు

# లార్డ్స్‌లో వీరోచిత పోరాటం..

## 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'గా జడ్డూ..!



**లార్డ్స్:** లార్డ్స్‌లో గెలవాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు చేజార్చుకుంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైన దశలో సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అసమాన పోరాటంతో టీమ్‌ను గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు ఇంగ్లండ్ వెన్నులో వణుకుపుట్టించాడు. చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడిన జడ్డూ శ్రమకు తగిన గుర్తింపు దక్కింది. ఈ వెటరన్ ప్లేయర్‌ను ఆకాశానికెత్తేసిన ప్రధాన కోచ్ గౌతం గంభీర్ 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' ట్యాగ్ ఇస్తున్నామని చెప్పాడు.

'లార్డ్స్ టెస్టులో ఐదోరోజు భారత టెయిలెండర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జడేజా అద్భుత పోరాటం కనబరిచాడు. అందకే అతడు టీమిండియాకు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' అని గౌతీ అన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్కేట్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. 'లార్డ్స్ మైదానంలో జడేజా బ్యాటింగ్ వేరే లెవల్‌లో సాగింది. గత రెండు మ్యాచుల్లో అతడు నిలకడగా రాణించాడు. జడ్డూ డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడు. నేను కొన్ని ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. జడేజా ఆటలో ఎంతో పరిణతి సాధించాడు. నిఖార్సైన బ్యాటర్‌గా అవతరించాడు' అని డస్కేట్ వెల్లడించాడు.

అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో తొలి టెస్టులో కంగుతిన్న భారత జట్టు బర్మింగ్‌హమ్‌లో పంజా విసిరింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కగా.. పేసర్ ఆకాశ్ దీప్ 9 వికెట్లతో ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో చరిత్రాత్మక విజయంతో సిరీస్ సమం చేసిన టీమిండియా.. లార్డ్స్‌లోనూ ప్రత్యర్థికి దడ పుట్టించింది. కేఎల్ రాహుల్ శతకంతో భారీ స్కోర్‌కు బాటలు వేయగా.. బుమ్రా ఐదు వికెట్లతో బెన్ స్టోక్స్ బృందాన్ని కుప్పకూల్చాడు.

రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 192కే ఆలౌట్ చేసి సిరీస్‌లో పైచేయి సాధించే అవకాశాల్ని సృష్టించుకుంది. కానీ, నాలుగో రోజు కార్సే, ఆర్చర్ విజృంభణతో నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఐదో రోజు మిడిలార్డర్ కూడా అదే తడబాటు కొనసాగించగా రవీంద్ర జడేజా (61 నాటౌట్) ఒంటరి సైనికుడిలా పోరాడాడు.

# భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ

## ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా..!

**న్యూఢిల్లీ:** క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో






10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ.

జూలై 17న బర్మింగ్‌హమ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్‌ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

### దీప్తి, జెమీమా మెరుపులతో..

ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా గురి పెట్టింది. తొలి వన్డేలో 259 పరుగుల ఛేదనలో దీప్తి శర్మ (62 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(48)ల మెరుపులతో అద్భుత విజయంతో సిరీస్‌లో ముందంజ వేసింది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. జూన్ 19న లార్డ్స్ మైదానంలో జరుగబోయే రెండో మ్యాచ్‌లోనూ ఆతిథ్య జట్టును చిత్తు చేసి సిరీస్ పట్టేయాలనే కసితో ఉంది.

# భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో బంతుల నాణ్యతపై సందేహాలు..

## పరిశీలిస్తామన్న 'డ్యూక్స్'

## ఇంగ్లండ్ లో పర్యటిస్తున్న టీమిండియా

## త్వరగా ఆకారం కోల్పోతున్న డ్యూక్స్ బంతులు

## టీమిండియా ఆటగాళ్ల అసంతృప్తి



**లండన్:** భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో ఉపయోగిస్తున్న డ్యూక్స్ బంతుల నాణ్యతపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ సిరీస్‌లో ఉపయోగిస్తున్న డ్యూక్స్ బంతులు త్వరగా మెత్తబడుతున్నాయని, ఆకారం కోల్పోతున్నాయని ఆటగాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డ్యూక్స్ బంతుల తయారీదారులు మొదటి మూడు టెస్టు మ్యాచ్‌లలో ఉపయోగించిన బంతులను సమీక్షించనున్నట్లు ప్రకటించారు.

టీమ్ ఇండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఈ బంతుల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎర్ర బంతి ఇంత త్వరగా రూపు మారడం తాను ఇంతవరకు చూడలేదని అన్నాడు. అలాగే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ బంతులపై విమర్శలు చేశాడు. లార్డ్స్ టెస్టులో రెండో రోజున భారత ఆటగాళ్లు రెండుసార్లు బంతి మార్చిడి కోరడం కూడా వివాదాస్పదమైంది. ఈ విషయంపై ఇంగ్లండ్ మాజీ ఆటగాడు స్టువర్ట్ బ్రాడ్ కూడా డ్యూక్స్ బంతుల్లో సమస్య ఉందని వ్యాఖ్యానించాడు.

డ్యూక్స్ బంతుల తయారీదారు దిలీప్ జాజోడియా ఈ విమర్శలను సీరియస్‌గా తీసుకున్నారు. బంతులు 60-65 ఓవర్ల తర్వాత మార్చాలని సూచించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు బెంగళూరులో కార్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు తెలిపారు.

డ్యూక్స్ బంతులు ఇంగ్లండ్‌లో స్వింగ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయని, ఆరు వరుసల స్టిచింగ్‌తో ఎక్కువ కాలం ఆకారాన్ని నిలుపుకుంటాయని పేరుంది. అయితే, ఈ సిరీస్‌లో బంతులు పది ఓవర్లలోనే నాణ్యత కోల్పోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదం టెస్టు క్రికెట్‌లో బంతుల నాణ్యతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది.

# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్



**టాకీస్:** తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## గ్రామీణ నేపథ్యంతో వచ్చిన...కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

**టాకీస్:** అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు.

రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ




నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు-సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు-చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్త్వికత ఎక్కువగా కనిపిస్తుంది.



## 'రామాయణ'లో సాయిపల్లవిని సీతగా తీసుకుంది అందుకేనట!

భారతీయ సినీ పరిశ్రమలో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్‌గా 'రామాయణ'

ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి

గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం

అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం

ఈ కారణాలతోనే సాయిపల్లవిని సీతగా తీసుకున్నట్లు మేకర్స్ వెల్లడి

**టాకీస్:** భారతీయ సినీ పరిశ్రమలో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రావణుడి పాత్రలో యశ్ నటిస్తుంటే.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు మేకర్స్ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక పాత్రలు పోషించిన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవిని తీసుకోవడం వెనుక ఉన్న కారణాన్ని మేకర్స్ వెల్లడించారు. రాముడిగా రణ్‌బీర్‌ను తీసుకోవడానికి కారణం ఆయన గొప్పగా నటించే నైపుణ్యం, ప్రశాంతమైన వ్యక్తిత్వం అని తెలిపారు. అలాగే సీతా దేవిగా సాయిపల్లవిని తీసుకోవడానికి కారణం ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం, అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం అని మేకర్స్ పేర్కొన్నారు. కృత్రిమం కన్నా సహజ అందమే బాగుంటుందనే సందేశం ఇచ్చినట్లు ఉంటుందని టీమ్ రామాయణ తెలిపింది.

ఇక, ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ రామాయణపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి పార్ట్ 2026 దీపావళికి విడుదల కానుంది. అలాగే రెండో పార్ట్ 2027 దీపావళికి వస్తుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

## సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి




**టాకీస్:** తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

## సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

### సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు

### స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట



**టాకీస్:** చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే.

## ప్రముఖ తమిళ సినీ దర్శకుడు వేలు ప్రభాకరన్ కన్నుమూత

**టాకీస్:** తమిళ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ తమిళ చిత్రనిర్మాత, దర్శకుడు వేలు ప్రభాకరన్ (68) కన్నుమూశారు. కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున అకస్మాతుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రిలోనే తుది శ్వాస విడిచారు. వేలు ప్రభాకరన్ మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటని పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహాన్ని శనివారం సాయంత్రం (జులై 19) నుండి ఆదివారం మధ్యాహ్నం (జులై 20) వరకు



చెన్నైలోని వలసరవాక్కం నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. ఆదివారం సాయంత్రం పోరూరు శ్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయి.

తమిళ చిత్ర పరిశ్రమకు దర్శకుడిగా, సినిమాటోగ్రాఫర్‌గా, నటుడిగా వేలు ప్రభాకరన్ ఎనలేని సేవలందించారు. తన సినిమాల్లో నాస్తికత్వం, విప్లవాత్మక అంశాలను ప్రస్తావించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వం వహించిన 'కాదల్ కదై', 'కడవుల్', 'అదిసయ' 'మన్నితాన్', 'అసురన్' వంటి చిత్రాలు గుర్తింపు పొందడమే కాకుండా కొన్ని సందర్భాల్లో వివాదాలకు కూడా దారితీశాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.